నేటి నుంచి జలింధరరాజు జాతర

ఏర్పాట్లు చేసిన జెజ్జరి వంశీయులు, నిర్వాహకులు

ఆలయ గోడకు పెయింటింగ్ వేస్తున్న నిర్వాహకులు

గంగారం, ఫిబ్రవరి 27: ఆదివాసీ గిరిజన జాతరల్లో జెజ్జరి వంశీయుల ఇలవేల్పు జలింధరరాజు జాతర ఒకటి. మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలోని జెజ్జరి వారిగుంపు ప్రాంతంలో కొలువుదీరిన జలింధరరాజుకు ఏటా రెండు రోజుల పాటు జాతర నిర్వహిస్తారు. ఈ నెల 28న బుధవారం జెజ్జరి నాగేశ్వర్‌రావు ఇంటి నుంచి పాన్పుతో డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పూనకాలతో గుడిలోకి తీసుకురావడంతో జాతర ప్రారంభమవుతుంది. గురువారం ఉదయం గుట్ట నుంచి వనం (వెదురుబొంగు కంక) రూపంలో వనం గిరిజన సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేసి వనం గుడిలో ప్రతిష్ఠిస్తారు. రాత్రి సమయంలో ఆలయ ప్రాంగణంలో జెజ్జరి వడ్డెలు జలింధరరాజు పడిగెతో పూజలు చేసి, తెల్లవారుజామున దేవుడికి హారతి ఇస్తారు. తిరిగి శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. సాయంత్రం స్వామి వారు జనం వీడి వన ప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుందని, అదేరోజు మధ్యాహ్నం భక్తులందరికీ విందు భోజనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జలింధరరాజు జాతరను విజయవతం చేయాలని జెజ్జరి వంశీయులు, జాతర నిర్వాహకులు రాము, సమ్మయ్య, జెజ్జరి బాలయ్య పేర్కొన్నారు.

నేత్రపర్వం.. మల్లికార్జున రుద్రహోమం

మరిపెడ, ఫిబ్రవరి 27: మున్సిపల్ కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున ఆలయంలో మంగళవారం రుద్రహోమం, మూలమూర్తికి పంచామృతాభిషేకం కార్యక్రమాలను నేత్రపర్వంగా నిర్వహించారు. వన్నె వీరస్వామి, అల్వాల ఉపేందర్ స్వాముల నేతృత్వంలో నిర్వహించిన వేడుకల్లో భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

ఆయిల్‌పామ్ సాగులో మెళకువలు పాటించాలి

మరిపెడ, ఫిబ్రవరి 27: ఆయిల్‌పామ్ తోటల్లో రైతులు మెళకువలు పాటించాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి కే సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో రైతులకు ఆయిల్‌పామ్ సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. గ్రామంలో 78 మంది రైతులు 610 ఎకరాల్లో ఈ పంటను సాగు చేస్తున్నట్లు తెలిపారు. చీడపీడలు, కోతుల బెడద లేని ఈ పంట సాగు రైతులకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో అధికారులు అనిత శ్రీ, పున్నం చందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి

మహబూబాబాద్ రూరల్/ పెద్దవంగర/ తొర్రూరు, ఫిబ్రవరి 27: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అర్హులందరికీ పథకాలు అందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నేడు విజయ సంకల్ప యాత్ర రానున్నదని, తొలుత డోర్నకల్, మరిపెడ, నెల్లికుదురు మీదుగా మానుకోటకు చేరుకుందన్నారు. అదే విధంగా పెద్దవంగరలోని పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్‌యాదవ్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గ కోకన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్‌రావు మాట్లాడారు. అలాగే తొర్రూరులోని పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మార్చి ఒకటిన నియోజకవర్గంలో విజయ సంకల్పయాత్ర ప్రవేశిస్తుందని, తొర్రూరులో సాయంత్రం 5గంటలకు బహిరంగ సభ ఉంటుందన్నారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

మహిళ కూలికి పాముకాటు

దంతాలపల్లి, ఫిబ్రవరి 27: కూలి పనులు చేస్తున్న మహిళ పాముకాటుకు గురైన ఘటన మండలంలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నర్సింహులపేట మండలం పడమటిగూడెం శివారు గ్యామతండాకు చెందిన భూక్యా శైలజ మిరప తోటలో మిర్చి ఏరుతుండగా తాచుపాము కాటు వేసింది. గమనించిన స్థానికులు శైలజను దంతాలపల్లి ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లి ప్రథమ చికిత్స అనంతరం మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు.

పేద కుటుంబాలకు వరం 'కల్యాణలక్ష్మి'

- డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్
- 36 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నర్సింహులపేట : కల్యాణలక్ష్మి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

నర్సింహులపేట, ఫిబ్రవరి 27: పేదింటి ఆడబిడ్డలు, కుటుంబాలకు కల్యాణలక్ష్మి పథకం వరంలాంటిదని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రూనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో 36 మందికి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. మహిళలకు రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికీ రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తుందన్నారు. ఇసుక, బెల్లం, దందాలకు ఎలాంటి తావు లేదని, ఇలాంటి వ్యాపారాలు ఎవరు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సైకి ఆదేశించారు. అనంతరం జయపురం గ్రామాల రైతులు వరి పొలం ఎండిపోతున్నదని ఆకేరువాగులోకి ఎస్సారెస్పీ నీరు వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీటీసీ అనురాధ, ఎంపీడీవో శ్రీను, ఎంపీవో సోంలాల్, నాయకుడు రమేశ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలుకు నిరంతరం కృషి

చిన్నగూడూరు : ఆరు గ్యారెంటీల అమలుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని, రాబోయే పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించేలా కార్యకర్తలు పని చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రూనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రావుల రాంరెడ్డి నివాసంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మండలంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వ కట్టడాలు, సొంతంగా ఇండ్లు నిర్మించుకొనే వారికి రెవెన్యూశాఖ వారు అనుమతి నిచ్చి పర్యవేక్షించాలన్నారు. ఇసుక, నల్లబెల్లం, రేషన్‌బియ్యం వంటి అక్రమ వ్యాపారాలను అరికట్టాలని రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలపై స్థానికులు ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రావుల రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, ప్రధాన కార్యదర్శి నగేశ్, పార్టీ నాయకులు ఆదాం, బిక్కు, జీవన్, కిరణ్, భిక్షపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పెద్దవంగర : మండలంలోని బొమ్మకల్లు గ్రామ శివారులోని సర్పంచ్ తండాకు చెందిన తొర్రూరు మాజీ జడ్పీటీసీ జాటోత్ కమలాకర్‌నాయక్ తండ్రి పిచ్చానాయక్ సోమవారం రాత్రి మృతి చెందగా మంగళవారం ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రూనాయక్ నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకుడు నెర్రూనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు సురేశ్, నాయకులు మురళి, వెంకన్న, పూర్ణచందర్, శ్రీనివాస్, కర్ణాకర్, వేణు, మల్లేశ్, వీరయ్య తదితరులు ఉన్నారు.

నెల్లికుదురు పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం

- వీగిన తీర్మానం
- భంగపడ్డ కాంగ్రెస్

అవిశ్వాసం వీగినట్లు ప్రకటిస్తున్న డీసీవో

నెల్లికుదురు, ఫిబ్రవరి 27: నెల్లికుదురు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌లపై మంగళవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా వీగిపోయింది. ఈ సందర్భంగా డీసీవో ఎన్ వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్లు నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ ఈ నెల పాలకవర్గ సభ్యుడు జెల్ల సోమయ్యతోపాటు మరో 8 మంది సభ్యులు అవిశ్వాస తీర్మానానికి నోటీసులు జారీ చేశారు. దీంతో మంగళవారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో ఉదయం 11 గంటలకు అవిశ్వాస తీర్మానం ఉన్నట్లు సమాచారం ఇచ్చారు. ఈ తీర్మానానికి ఫిర్యాదు చేసిన వారిలో ఎవరూ హాజరు కాకపోవడంతో నిబంధనల ప్రకారం వీగిపోయినట్లు అధికారికంగా ప్రకటించారు.

కాంగ్రెస్‌లో అసమ్మతి

నెల్లికుదురు పీఏసీఎస్‌లో మొత్తం 13 మంది పాలకవర్గ సభ్యులు. అందులో ఒక్కరిద్దరు కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్లు. మిగిలిన డైరెక్టర్లను కలుపుకొని అవిశ్వాస తీర్మానానికి సిద్ధమయ్యారు. ఈ తీర్మానానికి ఫిర్యాదు చేసిన 9 మందిలో కాంగ్రెస్ డైరెక్టర్లు చైర్మన్ కుర్చీ కోసం కొట్లాడుకున్నా.. వారి మధ్య సయోధ్య కుదరలేదు. అవిశ్వాస తీర్మానం సమయానికి ఒక్కరూ హాజరు కాకపోవడంతో తీర్మానం వీగిపోయి కాంగ్రెస్ భంగపడినట్లు స్థానికులు ముచ్చటించుకుంటున్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

నర్సింహులపేట, ఫిబ్రవరి 27: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అలువాల వీరన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలను, పెన్షన్ రూ.4వేలు ఇవ్వాలన్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి, అర్హులందరికీ అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతులకు ఒకే విడుతలో రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూం ఇంట్లు కట్టుకున్న వారికి డబ్బులు చెల్లించాలన్నారు. సమావేశంలో గునిగంటి మోహన్, బండి శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్, సురేశ్, భాను, సర్వాన్, వీరయ్య, లింగయ్య, స్వామి, రామేశ్వరం, వెంకటరమణ, వెంకటయ్య, మధు, యాదగిరి, ఉస్మాన్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మరిపెడ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ఎంపీపీ అరుణా రాంబాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రూ.500కే గ్యాస్ పథకం లోనూ ఆంక్షలు, నిబంధనల పేర కొందరికి మాత్రమే పథకం వర్తించేలా కుట్రలు చేస్తున్నట్లు మండిపడ్డారు. తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.500కే గ్యాస్ అందజేయాలన్నారు. రైతుల రూ.2లక్షల రుణాలు తక్షణమే మాఫీ చేయాలన్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- జిల్లాలో హాజరు కానున్న 9,469 మంది విద్యార్థులు
- నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 27: ఇంటర్మీడియట్ విద్యార్థులకు నేటి నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 28 నుంచి మార్చి 14 వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో మొత్తం 9,469 మందికి ఫస్టియర్‌లో 4,560 మంది, సెకండియర్‌లో 4,909 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. 19 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి, విద్యార్థుల కోసం అధికారులు తాగునీరు, ఫ్యాన్లు, బెంచీలు తదితర సౌకర్యాలు కల్పించారు. 421 మంది ఇన్విజిలేటర్లకు పరీక్షలపై శిక్షణ ఇచ్చారు. ప్రతి కేంద్రం వద్ద ఆశవర్కర్, ఏఎన్ఎం, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. మాస్క్‌లు, శానిటైజర్లు సైతం సిద్ధం చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. నిమిషం ఆలస్యమైనా కేంద్రంలోకి అనుమతి ఉండదని తెలిపారు. ముందస్తుగా విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి గంట ముందుగానే సెంటర్‌కు చేరుకునేలా కౌన్సెలింగ్ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నాలుగు పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేశారని, ప్రతి బృందంలో నలుగురు ఉండేలా చర్యలు తీసుకున్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు సైతం కేంద్రాలను సందర్శించనున్నారు. అన్ని సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అపరిచితులకు అనుమతి ఉండదని జిల్లా అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలగొద్దు: ఎమ్మెల్యే

కురవి, ఫిబ్రవరి 27: మార్చి 7 నుంచి జరిగే వీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నాగుమయ్య దేవస్థానంలో జాతర పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి భక్తులకు సౌకర్యాలు సమకూర్చాలన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య రానివ్వద్దని, జాతర సక్సెస్ పోలీసు శాఖపై ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోత్ పద్మావతి, ఆలయ ఈవో సత్యనారాయణ, అన్ని శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

'పల్స్‌పోలియో'ను విజయవంతం చేయాలి

గార్ల : సబ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న నోడల్ అధికారి రాజ్‌కుమార్

డోర్నకల్, ఫిబ్రవరి 27: మార్చి 3న నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి సద్విజ అన్నారు. మంగళవారం డోర్నకల్ పీహెచ్‌సీలో అధికారులు, వైద్య సిబ్బందికి పల్స్‌పోలియోపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. తహసీల్దార్ కృష్ణవేణి, సీడీపీవో ఎల్లమ్మ, సీహెచ్‌వో వీరబాబు, సూపర్‌వైజర్లు వెంకన్న, ప్రమీల, విజయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

గార్ల : మండలంలోని పెద్ద కిష్టాపురం, మర్రిపెడ పల్లె దవాఖానాలను నోడల్ వైద్యాధికారి రాజ్‌కుమార్ మంగళవారం పరిశీలించి మాట్లాడారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. సబ్ సెంటర్ల ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నవీన్‌కుమార్, వేణు మాధవ్, రజిత, సబ్ సెంటర్ల ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

ముగిసిన సామాజిక తనిఖీ

డోర్నకల్, ఫిబ్రవరి 27: జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2022-23 సంవత్సరంలో 30 గ్రామ పంచాయతీల్లో జరిగిన పనులపై సామాజిక తనిఖీ మంగళవారం ముగిసింది. గ్రామాల వారీగా నిర్వహించిన పనుల సమీక్షలో రూ.2.14లక్షల అవినీతి జరిగినట్లు అధికారులు గుర్తించారు. రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో శాంతకుమారి, ఏఎస్‌వో యాకూబ్, విజిలెన్స్ అధికారి ఆదామ్, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఏపీవో పార్థసారథి, ఈసీ రఘు, కార్యదర్శులు, ఫీల్డు అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఇనుగుర్తి, ఫిబ్రవరి 27: మండలంలోని అయ్యగారిపల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ ఆదేశాల మేరకు మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు కూరెల్లి సతీశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాలోత్ మంజులా మంగ్యానాయక్, ఏఈ మానసరెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు మామిడి జనార్దన్, మండల అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యాం, సూర్యానాయక్, మాజీ సర్పంచ్ మామిడి శోభన్ పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

గూడూరు, ఫిబ్రవరి 27: పదో తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఐటీడీఏ డీడీ ఎం ఎర్రయ్య సూచించారు. మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. పట్టుదలతో చదివి 10 జీపీఏ సాధించాలని, ఉపాధ్యాయులు నిత్యం విద్యార్థులకు అందుబాటులో ఉంటూ అవగాహన కల్పించి సన్నద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు, సీఆర్పీ శోభన్‌రెడ్డి పాల్గొన్నారు.

జామాయిల్ తోట దగ్ధం

బయ్యారం, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని కాకతీయ నగర్ ఆరోగ్య ఉపకేంద్రం పక్కనే ఉన్న సల్లగుండ్ల వెంకటనారాయణకు చెందిన ఎనిమిది ఎకరాల జామాయిల్ తోట దగ్ధమైంది. స్థానికులు ఆర్పే ప్రయత్నం చేసినా మంటలు అదుపులోకి రాలేదు. దీంతో ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలను ఆర్పివేశారు. కాగా, సమీపంలో నివాస గృహాలు ఉండగా స్థానికులు భయాందోళన చెందారు. ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయా? లేక ఎవరైనా నిప్పంటించారా? అనే విషయం తెలియాల్సి ఉన్నది. రూ.3లక్షల వరకు నష్టం జరిగిందని రైతు తెలిపాడు.

ఎస్సారెస్పీ కాల్వ పరిశీలన

దంతాలపల్లి, ఫిబ్రవరి 27: మండల కేంద్ర శివారులోని 7ఎల్ ఎస్సారెస్పీ ఉప కాల్వను మంగళవారం ఈఈలు సమ్మిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. ఎస్సారెస్పీ డీబీఎం-60 నుంచి 7ఎల్ ఉప కాల్వ ద్వారా నీటిని విడుదల చేసి బొడ్లాడ, కొమ్ములవంచ, దంతాలపల్లి గ్రామాల చెరువులను నింపి, ఆకేరు వాగుకు నీటిని తరలించేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. వారి వెంట డీఈలోలు వినయ్, రాజ్‌కుమార్, ఏఈలు, రైతులు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నియామకం

బయ్యారం, ఫిబ్రవరి 27 : యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా మండలంలోని జగ్గుతండాకు చెందిన తమ్మిశెట్టి వెంకటపతి నియామకమయ్యారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి మంగళవారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా వారికి వెంటపతి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలలో స్వయంపాలన

తొర్రూరు, ఫిబ్రవరి 27: మండలంలోని హరిపిరాల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పాలన నిర్వహించారు. హెచ్ఎంగా కాసర్ల అభిషేక్, ఎంఈవోగా మేకల బిందుప్రియ, డీఈవోగా దాసరోజు లేహిత, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం విలాసాగరపు అనురాధ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదలతో అన్ని కార్యక్రమాల్లో పాల్గొని ఉన్నతులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for Degree and Junior College Admissions (20 years Experience) Cont: **8121554649, 9391660036.** NTW-323172

★Urgent Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND Bank's Loans. Need Exp. & Fresher Female Tele-Callers, Sal+Inc. etc., Job Location: HNK, Cont: **+91 8712312528.** NTW-5693

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319447

CHANGE OF NAME

★I, SYED KHAJA ZAINULABDDIN JAVID, R/o. 3-1-279/3, Kakatiya Cly., Hanamkonda, TS. I am Changing My Father Name from SYED KHAJA ABDUL RASHEED to (Late) SYED ABDUL RASHEED QUADRI. NT-311632

CHANGE OF NAME

I, VULLI KIRANKUMAR, S/o. VULLE KRISHANAIAH (New Name), previously called VULLE KIRAN KUMAR, S/o. VULLE KRISHANAIAH (Old Name), and R/o. H.No. 5-1-99/3, Seva Nagar, Maripeda Banglow, Beside Old Indane Gas, Maripeda Mandal, Mahabubabad Dist.-506315, T.S., India. and solemnly declare

PLOT FOR SALE

★2 ఎకరాల 23 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. రామప్ప గుడికి 1.5 kms సమీపంలో, వెంకటాపూర్, ములుగు (D), వరంగల్. సంప్ర: 8686589800. NTW-323173

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565

ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి

తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎస్సై గోపి ■ వ్యాపారులకు నోటీసులు జారీ

కురవి, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని వీరభద్రస్వామి ఆలయ పవిత్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎస్సై గోపి, ఎంపీవో రఘుపతిరెడ్డి అన్నారు. మార్చి 7 నుంచి 22 వరకు జరిగే వీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలకు వచ్చే అశేష భక్తులను దృష్టిలో పెట్టుకొని రెవెన్యూ, గ్రామ పంచాయతీ, పోలీసులు సంయుక్తంగా రోడ్డు పక్కన ఉన్న వ్యాపారులకు మంగళవారం నోటీసులు జారీ చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దని, రోడ్డుపై దుకాణాలు పెడితే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. జీపీ ఈవో దివాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించాలి

డీఈ విజయ్‌కుమార్

కేసముద్రం, ఫిబ్రవరి 27: వినియోగదారులకు అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్‌కో డీఈ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కేసముద్రం, ఇనుగుర్తి మండలాల సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల సమయంలో వినియోగదారులు, అధికారులకు విధిగా ముందస్తు సమాచారం అందించాలన్నారు. ఇంటర్, పదో తరగతి పరీక్షలు ఉన్నందున సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. త్వరలో ప్రభుత్వం అందించనున్న గృహలక్ష్మి పథకంతో అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. సమావేశంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈలు రాజు, శశిధర్, ఏఏవో రమేశ్, సబ్ ఇంజినీర్ కరుణాకర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

30 క్వింటాళ్ల నల్లబెల్లం సీజ్..

ముగ్గురిపై కేసు నమోదు

నర్సింహులపేట, ఫిబ్రవరి 27: అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటికను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గంధ్రాతి సతీ